


VARTHAA SAKSHAMU
RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 16 | మంగళవారం 16 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

# మాజీ ఎమ్మెల్యే శిల్ప వర్సెస్.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా



- మాటల యుద్ధాలతో రగులుతున్న రాజకీయం
- అధికార పార్టీ హోదాలో ప్రతిపక్ష పార్టీ నేతలకు అధికారుల అండ
- శ్రీశైలం నియోజకవర్గం లో రెండు పార్టీల మధ్య చెలరేగిపోతున్న నేతల ఆగ్రహం
- కూటమి ప్రభుత్వంలో అభివృద్ధిని చూసి ఓరువ లేక ప్రతిపక్షం నేతల రాజకీయ ఎత్తుగడలు
- ప్రత్యర్థుల రాజకీయ ఎత్తుగడలను నియోజకవర్గంలో తిప్పి కొట్టడమే ఎమ్మెల్యే
- బుడ్డా రాజకీయం

నువ్వా -నేనా అంటూ ఇద్దరి నేతల రాజకీయం పై ప్రత్యేక కథనం 2



# మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

**కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌పై రేవంత్ విమర్శలు**

**ఐఆర్ఎఫ్‌సీ రుణం నిలిపేశారన్న వాదన**

**ఎన్ఓసీ ఇస్తే చాలన్న సీఎం**


**బీజేపీ, బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోందని ఆరోపణ**

వార్త సాక్ష్యం హైదరాబాద్ విస్తరణను అడ్డుకుంటుందని కేంద‌మంత్రి జి. కిషన్ రెడ్డేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో టేకోవర్ కావాల్సిన ఐఆర్ఎఫ్‌సీ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున అంతా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. కానీ, కిషన్‌రెడ్డి తన సహచర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. మిగతా2లో



## ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాలలో ఊపందుకున్న బెల్ట్ షాపుల దందా



**బినామీల పేరుపై చీకటి వ్యాపారం అధికారుల అండదండలు**

**పుష్కలంగా ఉండడంతో క్వాటర్ పై పది రూపాయలు తగ్గింపు**


**నా వ్యాపారం... నా ఇష్టం నన్ను ప్రశ్నించే దమ్ము మీకుందా అంటూ అధికారులకు సవాల్**

**ఎమ్మార్పీ ధర కన్న అతి తక్కువ ధరకు బెల్ట్ షాపుల వ్యాపారం**

**అధికార పార్టీ అండదండలతో యదేచ్చగా మద్యం దోపిడి**

ఆత్మకూరు జూన్ 15 వార్త సాక్ష్యం

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక మద్యం బాబు లకు ఇష్టమైన మధ్యాన్ని అందించాలని లక్ష్యంతో ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం షాపులను టెండర్ రూపంలో నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈ వ్యాపారాన్ని పెద్ద ఎత్తున కొనసాగిస్తున్నారు ఈ నేపథ్యంలోనే మరికొందరికి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపులలో సబ్సిడీ రూపంగా బినామీ పేర్లతో కొందరు అధికార పార్టీ నేతలు మద్యం షాపులను దక్కించుకున్నారు ఎలాంటి సబ్సిడీ లేదా నష్టపోతున్న మద్యం షాపుల యాజమాన్యాలకు ప్రతి సంవత్సరం లక్షల్లో నష్టం వాటిల్లుతుందని ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది చీకటి వ్యాపారాన్ని మద్యం మాఫియా గా మార్చుకున్న కొందరు బినామీ నాయకులు అధికారుల అండదండలతో యదేచ్ఛగా · మిగతా2లో




# పేర్లు మారితే చరిత్ర మారిపోతుందా?

- తెలుగు రాష్ట్రాల్లో సామాజిక వర్గీకరణ, మత గుర్తింపులు
- రిజర్వేషన్లపై నిశ్శబ్దంగా సాగుతున్న ఒక చర్చ ఇప్పుడు బహిరంగ వేదికలపై వినిపిస్తోంది

ఆత్మకూరు జూన్ 15 వార్త సాక్ష్యం :గతంలో పింజారి, దూదేకుల, ఫకీర్, అత్తర్ వృత్తులకు చెందిన కొన్ని కుటుంబాలు కాలక్రమేణా షేక్, సయ్యద్ వంటి పేర్లను స్వీకరించాయని సామాజిక వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ మార్పుల వెనుక కేవలం పేరు మార్చుకోవడం మాత్రమే కాదు, ఒక సామాజిక చరిత్ర కూడా ఉందని పలువురు చెబుతున్నారు. · మిగతా2లో

## భూపాలపల్లి సింగరేణి గనిలో పేలిన మందుగుండు

2





## ఆత్మకూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ చూపుజనసేన వైపు..!

జనసేన

వివరాలు 2లో..

- నియోజకవర్గంలో కీలక నాయకుడిగా రాజకీయ చక్రం
- శ్రీశైలం నియోజకవర్గం మాజీమంత్రి అనుచరుడిగా రాజకీయాలు
- మెగాస్టార్ ఫ్యాన్స్ అధ్యక్షుడిగా పనిచేసిన ఆ నాయకుడి ప్రస్థానం
- రెండు తెలుగు రాష్ట్రాలలో కీలక రాజకీయాలలో ప్రాధాన్యత ఇచ్చిన నేతగా గుర్తింపు
- త్వరలో జనసేన పార్టీలో చేరెందుకు సిద్ధం
- శ్రీశైల నియోజకవర్గంలో పెరుగుతున్న జనసేన పార్టీ ఆదరణ




## తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం

**ఢిల్లీలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు**

- తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యమెందుకని ప్రశ్న
- రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచిందన్న పవన్ కల్యాణ్
- తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం జనసేన పనిచేస్తుందన్న పవన్

వార్త సాక్ష్యంతెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్లు గడుస్తున్నా, ఉద్యమ అమర వీరులను సముచితంగా గుర్తించి గౌరవించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప మిగతా2లో

## దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు

**కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మోదీ శుభాకాంక్షలు**

**కష్టపడే నాయకుడని ప్రశంసలు**

**బొగ్గు, గనుల రంగంలో సంస్కరణలు చేపట్టారని కితాబు**

**అమిత్ షా సహా ఇతర కేంద్ర మంత్రులూ శుభాకాంక్షలు**

వార్త సాక్ష్యంకేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. దేశ ప్రగతి కోసం అంకితభావంతో పనిచేసే నాయకుడిగా ఆయన్ను అభివర్ణించారు. బొగ్గు, గనుల రంగాలమిగతా2లో



# పశ్చిమాసియాలో శాంతికి మార్గం



## అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ

**అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరినట్టు ప్రకటన**

**హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నట్లు ప్రకటించిన ట్రంప్**

**ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ.. శాంతి నెలకొనాలని ఆకాంక్ష**

వార్త సాక్ష్యంపశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాంతంలో వివాదానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాల మధ్య అవగాహన కుదరడాన్ని భారత మిగతా2లో

# మాజీ ఎమ్మెల్యే శిల్ప వర్సెస్.. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా...

**-మొదటి పేజీ తరువాయి:** ప్రజా సంక్షేమం.. అభివృద్ధి.. కోసం పాటుపడుతూ నియోజకవర్గంలో ప్రశాంతంగా నెలకొన్న రాజకీయ చదరంగంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గత వారంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది వైసిపి పార్టీ ప్రత్యర్థుల రాజకీయాలను తిప్పి కొట్టే విధంగా శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తనదైన శైలిలో రాజకీయాలను కొనసాగిస్తూ నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకరం చుట్టారు నువ్వా - నేనా అంటూ మాటల యుద్ధాలతో జరుగుతున్న తాజా రాజకీయాల పరిణామాల దృశ్య నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పెను మార్పులు ఓటమి నేతలు వైసీపీ పార్టీకి కొమ్ము కాస్తున్నారా...!? లేక వైసీపీ పార్టీ నేతలు తమ రాజకీయ స్వలాభాల కోసం టిడిపి పార్టీలో త్వరలో చేరుతున్నారా...!? అనే రాజకీయాలపై నియోజకవ ర్గంలో అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతల ఎత్తుగడలపై పాఠకులకు ప్రత్యేక కథనం... శ్రీశైలం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కూటమి పాలకుల రెండేళ్ల పాలనలో బాబు మోసం అనే కార్యక్రమాలను చురుగ్గా చేపడుతున్నారు ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు పట్టణంలో వైసిపి పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ గా మారాయి ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న కూటమి నేతలు వైసిపి రాజకీయ ఎత్తుగడలను తిప్పి కొట్టేందుకు రెండు వర్గాల మధ్య రాజకీయం దుమ్ము దుమారమే రేపు తుంది ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ని రెచ్చగొట్టే విధంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మాటల యుద్ధం చేశారు అదే తరహాలోనే శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఈనెల 13వ తేదీ ఆత్మకూరు పట్టణంలో ఆర్ ఆర్ ఆర్. కన్వర్షన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి ఎస్ ఐ ఆర్.. కార్యక్రమంలో టిడిపి పార్టీ బూతు కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు పార్టీ శ్రేణుల మధ్య ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శిల్పా చక్రపాణి రెడ్డి చేసిన అనిచిత వ్యాఖ్యలను సవాల్ చేస్తూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తనదైన శైలిలో తిప్పి కొట్టారు నియోజకవర్గ అభివృ ద్ధి లో చర్చకు సిద్ధమా... లేక వైసీపీ ప్రభుత్వ ంలో చేసిన అభివృద్ధికి సిద్ధమా అంటూ ఘాటుగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి సవాల్ విసిరారు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కూటమి బురద చల్లే వ్యవహారాన్ని మానుకోవాలని ఘాటుగా విమర్శలతో మాటల యుద్ధం చేశారు రెండు పార్టీల మధ్య జరుగుతున్న రాజకీయంలో కూటమి ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీ అయినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అధికార హోదాలో అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని ప్రజల్లో చర్చ నీ అంశంగా మారింది రాష్ట్రంలో మరో ఆరు నెలల్లో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలకు నువ్వెంత -నేనెంత అంటూ మాటల యుద్ధంతో జరుగుతున్న రాజకీయానికి స్థిరపడుతుందా లేక ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారా..!? అనే రాజకీయ చర్చ కు తెర లేపుతుంది నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రైతుల సంక్షేమం, చెరువులు ప్రాజెక్టులు, తోపాటు గ్రామాలు పట్టణాలలో సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువలు అభివృద్ధి పథకంలో ముందుకు దూసుకెళ్తూ నియోజకవర్గం స్థాయిలో వైసిపి పార్టీ ప్రదార్థుల రాజకీయాలను తిప్పికొడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తనదైన శైలిలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రాజకీయాలు కొనసాగిస్తున్నారు ఈ నేపథ్యంలోనే వైసిపి నేతలు చేస్తున్న కుట్ర రాజకీయాలు, ఎదుర్కొనే దిశగా.. అతి త్వరలోనే వైసిపి పార్టీ నేతలకు పెద్ద ఎత్తున భారీ షాక్ ఇచ్చే విధంగా తాజా రాజకీయాల చేరుపులు మార్పులు జరగడం ఖాయమంటూ రాజకీయ విశ్లేషకులు మేధావులు చర్చించుకోవడం నియోజక వర్గంలో హాట్ టాపిక్ రాజకీయంగా మారింది.

# ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాలలో.. ఊపందుకున్న బెల్ట్ షాపుల దందా...

**-మొదటి పేజీ తరువాయి:** అండదండలతో యదేచ్ఛగా గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతుంది మద్యం షాపులలో ఎమ్మార్పీ ధర కన్న అతి తక్కువ ధరకు బెల్ట్ షాపులు నిర్వహించడంతో గ్రామీణ ప్రాంత ప్రజల్లో కొత్త రకమైన ఆలోచనలు మొదలయ్యాయి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాప్ లలో ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ అమ్మినా తక్కువ అమ్మినా ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపుల నిర్వాహకులపై విచ్చల విడిగా దాడులు నిర్వహించాల్సి ఉంది నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాలలో బెల్ట్ షాపుల దందా జోరుగా కొనసాగుతున్నప్పటికీ సంబంధించిన శాఖ అధికారులు నామ మాత్రపు దాడులు చేసి తాత్కాలిక కేసులు పెట్టడం తప్ప సరైన చర్యలు తీసుకోవడం లేదు గ్రామీణ ప్రాంతాలలో ఎమ్మార్పీ ధర కన్నా తక్కువ ధరకు బెల్ట్ షాపులలో మద్యం దొరకడంతో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల, నుంచి మద్యం తరలిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అధికారు లు చూసి చూడనట్టు వ్యవహరించడంతో అసలు రహస్యం ఏమిటి ఈ బెల్టు షాపుల దందాలో ఎవరి వాటా ఎంత..!? అనేది తెలియాల్సి ఉంది గ్రామీణ ప్రాంతాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తూ ఎమ్మార్పీ ధర కన్న అతి తక్కువ ధరకు మద్యాన్ని తరలిస్తున్న మాఫియా ముఠాపై చర్యలు తీసుకుంటారా లేక మామూళ్లకు అలవాటు పడి వారు ఇచ్చే కాసులు జేబుల్లో నింపుకుంటారా అనే విషయం తెలియాల్సి ఉంది అధికార పార్టీ అండదండలతో జోరుగా కొనసాగుతున్న బెల్ట్ షాపులకు బ్రేక్ వేస్తారా.. లేక ఇతర షాపులతో సమానంగా మద్యం ఎమ్మార్పీ ధరలకు విక్రయాలు జరుగుతారా అనే విషయాన్ని వేచి చూద్దాం అధికార పార్టీ అండదండలతో మద్యం దోపిడీకి పాల్పడు తున్న ఆ దోపిడీగాలపై సంబంధించిన శాఖ అధికా రులు చర్యలు తీసుకున్నట్లేనా లేకపోతే వారి వ్యాపా రం వారిదే... మా మామూలు మావే అంటూ అధికార పార్టీ నేతలకు కొమ్ముకాస్తున్న అధికారులు మద్యం మాఫియా దందాను ప్రోత్సహిస్తారని విషయాలను వేచి చూద్దాం...! ఈ విషయంపై ఆత్మకూరు ఎక్సైజ్ శాఖ ఇంచార్జి రామాంజనేయులు ను ప్రభాతవార్త చరవాణి ద్వారా వివరణ కోరగా.. ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాలలో ఎమ్మార్పీ ధర కన్నా తక్కువగా విక్రయిస్తున్న బెల్ట్ షాపులపై దాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు ఆత్మకూరు పట్టణంలో ఓ మద్యం షాపు నుంచి బెల్ట్ షాపులకు తక్కువ ధర తీస్తున్నారు అనే సమాచారం మా శాఖ అధికారు లకు ఉందని వివరించారు త్వరలోనే ఆత్మకూరు ప్రాంతంలో మా శాఖ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై దాడులు చేసి సంబంధించిన షాపు యజమానిపై చర్యలు తీసుకుంటామని ఇశీన్చార్జి ఎక్సేంజ్ సీఐ రామాంజనేయులు సోమవారం వార్త సాక్ష్యంతో చరవాణి ద్వారా మాట్లాడారు

## ఆత్మకూరు మాజీ సింగిల్ విండో చైర్మన్ చూపు... జనసేన వైపు..!

**-మొదటి పేజీ తరువాయి:** ఒకప్పుడు శ్రీశైలం నియోజకవర్గం లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాజకీయ నేతగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు ప్రస్తుతం ఆ నాయకుడు రాజకీయాలకు దూరంగా ఉంటూ కేవలం తన సొంత పనుల మీదనే నిలిచారు మెగాస్టార్ చిరంజీవి కోసం ఆత్మకూరు ప్రాంతంలో అధ్యక్షుడిగా పనిచేశారు అయితే రాజకీయ పరిణామాల దృశ్య పార్టీలలో చేర్పులు,మార్పులు, జరగడంతో, గత కాంగ్రెస్ పార్టీలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శ్రీశైల నియోజకవర్గం న్యాయశాఖ మంత్రి ముఖ్య అనుచరుడుగా ఉంటూ తనదైన శైలిలో రాజకీయాలు చేశారు ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ గా ఉంటూ రైతుల శ్రేయస్సు కోసం పాటుపడిన సీనియర్ నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన పార్టీలో చేరేందుకు ఆ నాయకుడు సిద్ధమవుతున్నట్లు విశ్వనీయ వర్గాల సమాచారం శ్రీశైలం నియోజకవర్గం లో జనసేన పార్టీకి బలం చేకూర్చే విధంగా ఆ నాయకుడు పార్టీలో చేరుతున్నట్లు సమాచారం త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా తన అనుచర వర్గాన్ని తీసుకొని జనసేన పార్టీలో చేరెందుకు సిద్ధమవుతున్నట్లు పట్టణంలో జోరుగా చర్చలు కొనసాగుతున్నాయి నియోజకవర్గంలో కీలక నాయకుడిగా రాజకీయ చక్రం తిప్పి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్న ఆ నాయకుడు మళ్లీ జనసేన పార్టీలో కీలక రాజకీయాలు చేస్తున్నట్లు విశ్వనీయ వర్గాల సమాచారం ఏది ఏమైనప్పటికీ ఆత్మకూరు పట్టణంలో సింగిల్ విండో చైర్మన్ గా రైతు శ్రేయస్సు కోసం అన్ని విధాలుగా పాటుపడిన ఆ మాజీ చైర్మన్ అతి త్వరలోనే జనసేన పార్టీ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు ఆత్మకూరు పట్టణానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం

## పేర్లు మారితే చరిత్ర మారిపోతుందా..!?

**-మొదటి పేజీ తరువాయి:**
గతంలో పింజారి, దూదేకుల, ఫకీర్, అత్తర్ వృత్తులకు చెందిన కొన్ని కుటుంబాలు కాలక్రమేణా షేక్, సయ్యద్ వంటి పేర్లను స్వీకరించాయని సామాజిక వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ మార్పుల వెనుక కేవలం పేరు మార్చుకోవడం మాత్రమే కాదు, ఒక సామాజిక చరిత్ర కూడా ఉందని పలువురు చెబుతున్నారు. కొన్నిచోట్ల వివక్ష, సామాజిక దూరం, గౌరవప్రదమైన స్థానం కోసం జరిగిన ప్రయత్నాలు ఈ మార్పులకు కారణమయ్యాయని వృద్ధులు, సామాజిక పరిశోధకులు పేర్కొంటున్నారు. అయితే ఇక్కడ ఒక ముఖ్యమైన ప్రశ్న తలెత్తుతోంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న రిజర్వేషన్ల ప్రయోజనాలు నిజంగా అర్హులైన వారికే అందుతున్నాయా? లేక సామాజిక గుర్తింపుల మార్పుల కారణంగా అసలు వెనుకబడిన వర్గాల ప్రజలు అవకాశాలను కోల్పోతున్నారా? రిజర్వేషన్ అనేది పేదరిక నిర్మూలన పథకం మాత్రమే కాదు. చారిత్రకంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే రాజ్యాంగబద్ధమైన సాధనం. అలాంటి వ్యవస్థలో సరైన అర్హతల నిర్ధారణ, సామాజిక-ఆర్థిక పరిస్థితుల సమీక్ష, ప్రభుత్వ రికార్డుల పారదర్శకత అత్యంత అవసరం. ఇంకో కోణంలో చూస్తే, గతంలో వివక్షకు గురై తమ గుర్తింపులను మార్చుకున్నవారి బాధలను కూడా విస్మరించలేం. ఒకప్పుడు సమాజంలో గౌరవం కోసం పేరు మార్చుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? సమానత్వం బోధించే మతాల్లో కూడా సామాజిక అంతరాలు ఎందుకు కొనసాగాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సిన అవసరం ఉంది. అందువల్ల ఈ అంశాన్ని కేవలం ఒక వర్గానికి వ్యతిరేకంగా కాకుండా, సామాజిక న్యాయం కోణంలో పరిశీలించాలి. ప్రభుత్వం, సామాజిక శాస్త్రవేత్తలు, మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు కలిసి సమగ్ర అధ్యయనం చేపట్టి వాస్తవాలను వెలికితీయాలి. ఎందుకంటే పేర్లు మారవచ్చు... కానీ చరిత్ర, సామాజిక వాస్తవాలు, రాజ్యాంగ లక్ష్యాలు మారవు. రిజర్వేషన్ల అసలు ఉద్దేశం అర్హులైన వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడమే. ఆ న్యాయం జరుగుతోందా లేదా అన్నది సమాజం మొత్తం ఆలోచించాల్సిన అంశం. ప్రజల్లో ఉంది

# పశ్చిమాసియాలో శాంతికి మార్గం..

**-మొదటి పేజీ తరువాయి:** ఈ ఒప్పందం అమలుతో పశ్చిమాసియాలో తిరిగి శాంతి, స్థిరత్వం నెలకొంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా కుదిపేసి, విస్తృత యుద్ధ భయాలకు కారణమైన ఈ వివాదం ముగింపు దిశగా సాగడం ఒక ముఖ్యమైన పరిణామం. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందం పూర్తయినట్టు ప్రకటన చేశారు. చరిత్రాత్మక దౌత్య విజయంగా అభివర్ణిస్తూ, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని ముగించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుందని తెలిపారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! హర్మూజ్ జలసంధిని టోల్ లేకుండా తిరిగి తెరిచేందుకు నేను పూర్తి అధికారం ఇస్తున్నాను. అదే సమయంలో అమెరికా నౌకా దిగ్బంధనాన్ని తక్షణమే తొలగించాలని ఆదేశిస్తున్నాను. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లు ప్రారంభించండి" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ ఒప్పందంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అంతరాయానికి, అనేక దేశాల్లో ప్రాణనష్టానికి కారణమైన పశ్చిమాసియా వివాదానికి ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన అవగాహనను నేను స్వాగతిస్తున్నాను. ఈ ఒప్పందం అమలుతో ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరించడంతో పాటు నౌకాయాన స్వేచ్ఛ, వాణిజ్యం సజావుగా సాగుతాయని భారత్ ఆశిస్తోంది. మిగిలిన అంశాలపై కూడా చర్చలు జరిగి, సుస్థిరమైన తుది ఒప్పందం కుదురుతుందని ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు. మరో పోస్టులో ట్రంప్ ఈ ఒప్పందాన్ని చారిత్రక విజయంగా అభివర్ణించారు. "ఈ గొప్ప ఒప్పందం మొత్తం ప్రాంతానికి శాంతి, భద్రతను తెస్తుంది. గతంలో ఎందరో అధ్యక్షులు ఇరాన్‌తో శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ ప్రాంత నాయకులు, నిజమైన శాంతిని సాధించడంలో సహాయపడగల అధ్యక్షుడిని మొదటిసారి కనుగొన్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంపై శుక్రవారం అధికారికంగా సంతకాలు జరుగుతాయని, జలమార్గంలోని మైన్‌లను తొలగించే ప్రక్రియతో పాటే జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ తెలిపారు. అయితే, ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ వెల్లడించలేదు. వైట్ హౌస్ నుంచి కూడా అధికారికంగా ఎలాంటి పత్రాలు విడుదల కాలేదు. ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా విధించిన ఆంక్షల వంటి దీర్ఘకాలిక సమస్యలపై ట్రంప్ తన పోస్టులలో ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం గమనార్హం. ప్రస్తుతానికి మాత్రం హోర్ముజ్ జలసంధి ద్వారా వాణిజ్య నౌకల స్వేచ్ఛాయుత రవాణాను పునరుద్ధరించడమే ఈ ఒప్పందం తక్షణ లక్ష్యంగా కనిపిస్తోంది.

## మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు

**-మొదటి పేజీ తరువాయి:** రాజకీయంగా నష్టం జరుగుతుందనే కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసే మెంట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై కేంద్రాన్ని అడిగితే.. కింద సమస్యలు ఉన్నాయని తెలిపినట్లు వెల్లడించారు. మెట్రో విస్తరణకు రూ. 40 వేల కోట్లు కావాలని, అంతా మేమే భరిస్తాం, కేవలం ఎన్ఓసీ ఇవ్వండి కేంద్రం భాగస్వామ్యం లేకుండా నిర్మిస్తామన్నాం. సమస్యలపై చర్చిద్దామంటే కిషన్‌రెడ్డి సమయం ఇవ్వట్లేదని రేవంత్ అన్నారు. ఆయనపై ఎలాంటి కోపం లేదని తెలిపారు. కేవలం ఆయన నుంచి సహకారం మాత్రమే కోరుకుంటున్నా నన్నారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతి, నిధులు ఇచ్చారని, విశాఖ మెట్రో నిర్మాణానికి కూడా అనుమతులు ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, హైదరాబాద్ మెట్రోకు నిధులతో పాటు అనుమతులూ లేవని విమర్శించారు. అక్కడే వివక్ష ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని ఆరోపించారు. కేసీఆర్‌కు కిషన్ రెడ్డి లొంగిపోయారని రేవంత్ ఆరోపించారు. ఆయనకు అంత తెలివిలేదంటూ ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ చెప్పినట్లు నడుచుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి వెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెట్రో నిర్మాణాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించలేదన్నారు. ఇప్పుడు దాన్ని సరిచేసుకుంటామంటే వివిధ రకాలుగా అడ్డు తగులుతున్నారని ఆరోపించారు.

## భూపాలపల్లి సింగరేణి గనిలో పేలిన మందుగుండు

**-మొదటి పేజీ తరువాయి:** జిల్లాలోని సింగరేణి సంస్థకు చెందిన కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీకే) 5వ గనిలో సోమవారం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గని లోపల బొగ్గు ఉత్పత్తి పనుల్లో భాగంగా బ్లాస్టింగ్ నిర్వహిస్తుండగా ఊహించని విధంగా మందుగుండు చేతిలోనే పేలిపోయింది. ఈ ఘటనలో శ్రీరాముల ప్రదీప్ అనే కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. గని అంతర్భాగంలోని 13వ లెవెల్‌లో బొగ్గును వెలికితీసేందుకు మందుపాతరలు అమర్చి బ్లాస్టింగ్ ప్రక్రియను చేపట్టారు. అయితే, ఆ సమయంలో మందుగుండు హఠాత్తుగా చేతిలోనే పేలడంతో ప్రదీప్ ఎడమ చేతికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడే ఉన్న తోటి కార్మికులు అప్రమత్తమై, తీవ్ర రక్తస్రావంతో ఉన్న ప్రదీప్‌ను.. భూపాలపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న సింగరేణి ఉన్నతాధికారులు.. గని వద్దకు చేరుకుని సమగ్ర విచారణను ప్రారంభించారు.

## దేశ ప్రగతికి అంకితభావంతో పనిచేస్తున్నారు.

**-మొదటి పేజీ తరువాయి:** బొగ్గు, గనుల రంగాల బలోపేతానికి కిషన్‌రెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. సోమవారం 'ఎక్స్' వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మోదీ.. కిషన్‌రెడ్డి కష్టపడి పనిచేసే నాయకుడని పేర్కొన్నారు. సంస్కరణలు, విధానపరమైన చర్యల ద్వారా బొగ్గు, గనుల రంగాల్లో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని కొనియాడారు. కిషన్‌రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా తీర్చిదిద్దాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం కిషన్‌రెడ్డి సేవలను ప్రశంసించారు. బొగ్గు, గనుల రంగాల అభివృద్ధి, ఆధునికీకరణ కోసం ఆయన చేస్తున్న కృషి దేశ పురోగతికి దోహదపడుతోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు కూడా కిషన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం..

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్లు గడుస్తున్నా, ఉద్యమ అమరవీరులను సముచితంగా గుర్తించి గౌరవించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమంలో సుమారు 1,200 మంది ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "ప్రజలు ప్రాణత్యాగాలు చేసేంత గొప్ప నేల అది. అందుకే నాకు ఆ నేల పట్ల, అక్కడి ప్రజల పట్ల ఎంతో గౌరవం ఉంది. ఒక లక్ష్యం కోసం ఇంతమంది ఆత్మబలిదానాలు చేసుకుంటారా అనిపించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో అమరవీరులకు నివాళులర్పించేందుకు తాను వెళ్లాలని భావించగా, ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని ఈ సందర్భంగా ఆరోపించారు. యువతను బలిచేసి కొందరు నాయకులు తెలంగాణలో అధికార పీఠాన్ని అధిరోహించారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమ అసలు ఆకాంక్షల సాధన కోసం జనసేన నిరంతరం శ్రమిస్తుందని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ఉండి భవిష్యత్తు ప్రయోజనాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## ఒంగోలులో ఆత్మకూరు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో అవకాశం



ఆత్మకూరు జూన్ 15 వార్త సాక్ష్యం

ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాల పాణ్యం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి గిరిజన విద్యార్థులు 1 రాకేష్ నాయక్ ఎల్ బండ తండా వెల్దుర్తి 2 తరుణ్ కుమార్ ఆత్మకూరు ఇద్దరు విద్యార్థులు ట్రిపుల్ ఐటీ ఒంగోలు కళాశాలలో సీటు సాధించడంతో పాఠశాల ప్రిన్సిపల్ జె.కృష్ణనాయక్ విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు అయినటువంటి ఎన్. శైలజ మాట్లాడుతూ పాణ్యం గిరిజన గురుకుల పాఠశాలలో మంచి సౌకర్యాలు ఉన్నాయని అన్ని వసతులు ఉచితంగా అందిస్తున్నారని, ప్రతి నెల విద్యార్థుల కు ఉచితంగా కాస్మోటిక్ ఇస్తున్నారని ,తల్లికివందనం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెట్టిస్తున్నారని, ఆరోగ్య వసతి కల్పిస్తున్నారని తెలియజేశారు .అలాగే ఇటీవల డీఎస్సీ ద్వారా ఎంపికైన నూతన టీచర్లు మంచి బోధనను అందించడం ప్రిన్సిపాల్ పర్యవేక్షణ వల్ల విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ సీటు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు.

## నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో, దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్లో పంపిణీ



నందికొట్కూరు జూన్ 15 వార్త సాక్ష్యం

సోమవారం నంద్యాల పార్లమెంటు లోని ఏడు నియోజకవర్గాలలో ఉన్నటు వంటి దాదాపు 3000 మంది దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు మరియు దివ్యాంగుల పరికరాలను, 4కోట్ల రూపాయలు ఖర్చు చేసి వస్తువులను పంపిణీ చేయడం నంద్యాల పార్లమెంటు ఎంపీ బైరెడ్డి శబరి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీ శబరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలుస్తుందని ఇంత పెద్ద మొత్తంలో దివ్యాంగులను ఆదుకున్న చరిత్ర ఒక్క బైరెడ్డి శబరి దక్కుతుందని కొన్ని వేల కుటుంబాలకు అండగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా,టిడిపి నాయకులు డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ ,నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ హరిబాబు, టిడిపి నాయకులు దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ

-జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఐపీస్

-ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న ఎస్పీ

-బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం.




నంద్యాల జూన్ 15 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీస్ సోమవారం నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీ గారు అక్కడ పోలీస్ స్టేషన్‌కు వివిధ సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చేందుకు వచ్చిన బాధితులతో ఎస్పీ గారు స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలను, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో సిబ్బంది ప్రవర్తన ఎలా ఉంది, ఫిర్యాదులపై స్పందన ఎలా ఉందనే విషయాలపై స్పష్టత తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. "పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడికి తక్షణమే స్పందించి న్యాయం చేయడమే మా ప్రథమ ప్రాధాన్యత. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను క్షేత్రస్థాయిలో అమలు చేయాలి. బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. అనంతరం, కేసుల పురోగతిపై స్టేషన్ అధికారులతో ఎస్పీ గారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, బాధితులకు తగిన న్యాయం జరిగేలా చూడాలని అక్కడి అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

# శ్రీశైలానికి వచ్చే భక్తుల సదుపాయాల పై సమీక్షా సమావేశం

శ్రీశైలం జూన్ 15 వార్త సాక్ష్యం

శ్రీశైల దేవస్థానంలో భక్తులకు ప్రాథమిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండాలి.పారిశుద్ధ్యం త్రాగునీటి సరఫరా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మెరుగైన సౌకర్యాల ఏర్పాట్లలో ప్రత్యేక శ్రద్ధ కనపరచి భక్తులు వందశాతం సంతృప్తి పడే విధంగా సౌకర్యాలను మెరుగు పరచాలని సోమవారం కార్యనిర్వాహణ అధికారి ఎం శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో శ్రీశైలం క్షేత్రంలో భక్తులకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై చర్చించారు అనంతరం క్షేత్రాన్ని సందర్శించే భక్తులు దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా ఆయా ఏర్పాట్లు ఆదేశించారు. మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాల కల్పనే దేవస్థానం లక్ష్యమని అన్నారు. అదేవిధంగా మంచినీటి సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ, శౌచాలయాల నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనపై భక్తుల నుంచి వందశాతం సానుకూలత స్పందనే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. క్యూలైన్లు, క్యూకాంప్లెక్సులలో వాటర్ క్యాన్లతో త్రాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాధిపతులను ఆదేశించారు. క్షేత్రపరిధిలో నీటి వినియోగంలో అంతరాయాలను క్రమబద్ధీకరించి వృర్థాలను తొలగించి మురుగునీటి వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. అలాగే క్షేత్రపరిధిలో పైపులైన్ల పనితీరును నిరంతరం పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని తెలియజేశారు. అదేవిధంగా భక్తులకు అవసరమైనంత మేర చల్లటి త్రాగునీటిని అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వాటరు వర్కు విభాగాన్ని ఆదేశించారు.



గతంలో వలనే అన్ని సత్రాల వారు కూడా చలివేంద్రాలను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాలలో చల్లని నీటిని భక్తులకు అందిచేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం క్షేత్రపరిధిలోని దేవస్థానం కాటేజీలు, గదులను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని సంబంధిత పరిసరాలలో చెత్తాచెదారాలు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని వసతి విభాగాన్న భక్తులకు ఉన్నాయా లేవా అనే సౌకర్యాలపై పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి. మురళీబాలకృష్ణ, సహాయ కార్యనిర్వహణాధికారులు బి. మల్లికార్జునరెడ్డి, కె. వెంకటేశ్వరరావు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 113 ఫిర్యాదులు

-ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించరాదని అధికారులకు ఆదేశాలు

-చట్ట పరిదిలో న్యాయం చేస్తామని ప్రజలకు భరోసా

-జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీస్

నంద్యాల జూన్ 15 వార్త సాక్ష్యం

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీస్ ఫిర్యాదిదారుల నుంచి 113 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు




తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా



చూడాలని,ఫిర్యాదుల పట్ల అలసత్వం వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలను జిల్లా ప్రధాన కార్యాలయానికి అందజేయాలన్నారు

# రైతు ఫిర్యాదుపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా

-వాట్సాప్ సందేశంతో కదిలిన అధికార యంత్రాంగం

-వివాదాస్పద భూమి సర్వేపై విచారణకు ఆదేశాలు.

నంద్యాల జూన్ 15 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లా మహానంది ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం వేగంగా స్పందిస్తున్న మరో ఉదాహరణ జిల్లాలో చోటు చేసుకుంది.మహానంది మండలం తమడపల్లి గ్రామానికి చెందిన రైతు భాష్యం రామచంద్రుడు తన భూమికి సంబంధించిన సమస్యపై నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా కు వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయగా,కలెక్టర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు విచారణ చేపట్టాలని ఆదేశించారు. రైతు భాష్యం రామచంద్రుడు సర్వే నంబర్ 267/2 లోని భూమికి సంబంధించి న్యాయస్థానాల్లో వివాదం పెండింగ్‌లో ఉందని, అలాంటి పరిస్థితుల్లో రెవెన్యూ మరియు సర్వే శాఖ అధికారులు కొలతల ప్రక్రియ చేపట్టడం వల్ల న్యాయపరమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే గ్రామంలో



శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులు ఏర్పడవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఇదే భూమికి సంబంధించి కోర్టుల తీర్పులు, అధికారిక రికార్డులు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా సర్వే నిర్వహణ కు నోటీసులు జారీ చేయడం సరికాదని రైతు ఆరోపించారు.భూ వివాదం కోర్టు పరిధిలో ఉండగా తొందరపాటు చర్యలు తీసుకోవడం వల్ల రైతులకు అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు . ఫిర్యాదు అందుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పూర్తి వివరాలను సేకరించాలని సంబంధిత రెవెన్యూ,సర్వే అధికారులను ఆదేశించి నట్లు సమాచారం.వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదిక సమర్పించాలని కూడా సూచించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందనపై రైతు సంఘాలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించి వాటిపై వెంటనే చర్యలు తీసుకుంటున్న కలెక్టర్ వైఖరి అభినందనీ యమని పేర్కొంటున్నారు.భూ హక్కులు, న్యాయ స్థానాల ఆదేశాలు పరిరక్షించే విధంగా పారదర్శక విచారణ నిర్వహించి,వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా రైతు భాష్యం రామచంద్రుడు తన సమస్యను పరిగణనలోకి తీసుకుని వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియాకు కృతజ్ఞతలు తెలిపారు.విచారణ నిష్పక్షపాతంగా జరిగి న్యాయం జరుగుతుందనే ఆశాభావాన్ని గ్రామస్థులు వ్యక్తం చేశారు.

# ఆత్మకూరులో మంత్రి నిమ్మల రామానాయుడు సందడి





-మంత్రిని కలిసిన టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి

ఆత్మకూరు జూన్ 15 వార్త సాక్ష్యం

శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో సోమవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, కర్నూలు జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు ఆకస్మికంగా సందడి చేశారు. కర్నూలులో నిర్వహించిన పార్టీ అధికారిక సమావేశానికి హాజరై తిరిగి ప్రయాణమవుతున్న క్రమంలో ఆయన ఆత్మకూరు పట్టణంలో ఆగారు. తీవ్రమైన ఎండ వేడిమి కారణంగా రోడ్డు పక్కన ఉన్న ఒక దుకాణం వద్ద ఆగి కొబ్బరి బోందం తాగారు. మంత్రి రామానాయుడు వచ్చిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆత్మకూరు మాజీ మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం స్థానిక రాజకీయాలు, నియోజకవర్గ పరిధిలోని పలు ప్రజా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మంత్రి రామానాయుడును చూసేందుకు స్థానిక ప్రజలు, వాహనదారులు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్థానిక యువత ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడగా, మంత్రి ఎంతో ఓపికగా అందరితో కలిసి ఫొటోలు దిగారు. అక్కడి ప్రజలతో కాసేపు ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఒక రాష్ట్ర స్థాయి మంత్రి అయి ఉండి కూడా, ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా సామాన్యుడిలా రోడ్డు పక్కన ఆగి ప్రజలతో మమేకమవ్వడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# హాస్టల్ సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

**-భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ**
**-కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలి**

ఆత్మకూరు జూన్ 15 వార్త సాక్ష్యం




పట్టణంలోని హాస్టల్ సమస్యలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి అదేవిధంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎం ఆర్ నాయక్ ఉపాధ్యక్షులు కే దినేష్ కుమార్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు సోమవారం పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో డాక్టర్ ధనుంజయ మీటింగ్ హాల్ నందు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా పట్టణంలోని హాస్టల్ సమస్యలు మరియు కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ సమస్యలు ఉన్నాయని వారు అన్నారు తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు దోపిడీ వలన విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు
అదేవిధంగా పట్టణంలోని ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో సొంత భవనాలు లేక సరైన వసతులు లేక విద్యార్థులకు తీవ్రమైన అవస్థలకు గురవుతున్నారని వారు అన్నారు జిల్లాలోని అన్ని సంక్షేమ వసతిగృహాలలో సమస్యలు అలానే ఉన్నాయని వారు అన్నారు తక్షణమే జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో సమస్యలన్నిటిని పరిష్కరించాలని జిల్లా అధికారులను డిమాండ్ చేశారు అదేవిధంగా ఫీజు రెగ్యులేషన్ కమిటీ వేసి కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థలలో అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందుకే ప్రభుత్వం నిబంధనలను తుంగలో తొక్కి వ్యాపార సంస్థలుగా విద్యా సంస్థలు మారాయని వారు అన్నారు బుక్స్ స్టేషనరీ లు విచ్చలవిడిగా విద్యాసంస్థలలో పెట్టి అధిక ఫీజులు దండుకుంటున్నాయని తక్షణమే అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల పై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ప్రతి విద్యా సంస్థలలో ఫీజు లా పట్టిక వేసి నోటీసు బోర్డులో పెట్టాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేశారు అలా ప్రభుత్వం నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు అదేవిధంగా ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల మరియు పాలిటెక్నిక్ కళాశాల ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గా విద్యార్థులకు విద్యను అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు ఈ సమస్యలు వెంటనే పరిష్కరించని యెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు అన్నారు ఈ సమావేశంలో ఆత్మకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు కే సాయి తేజ నాయకులు వెంకటే చిన్న అక్మల్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన





**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

వార్త సాక్ష్యం జూన్ 15 ఖమ్మం

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఈ రోజు అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించి పలు విద్యా సంబంధిత అభివృద్ధి కార్యక్రమాలనుప్రారంభించనున్నారు ఈ సందర్భంగా రెడ్డిగూడెం ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి విద్యార్థులుఉపాధ్యాయులు గ్రామస్తులతో మాట్లాడారు అనంతరం తిరుమలకుంట గ్రామపం చాయతీ పరిధిలోని తోగ్గూడెం, తిరుమలకుంట కాలనీలలో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాలల వద్ద రూ. 17.50 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ప్రహరీ గోడలను ప్రారంభించారు.
అనంతరం మొద్దులమడ గ్రామంలో ఇటీవల నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ. 4 లక్షల నిధులతో జీపీఎస్ పాఠశాలలో కల్పించిన మౌలిక వసతులను ప్రారంభించారు. అనంతరం దిబ్బగూడెం గ్రామపం చాయతీ పరిధిలోని దురదపాడు ఎంపీయూపీఎస్ పాఠశాలలో బాలబాలికల కోసం రూ.4 లక్షల వ్యయంతో విడివిడిగా నిర్మించిన మల్టీ యూనిట్ టాయిలెట్లను ప్రారంభించారు. చివరిగా నారాయ ణపురం ఎంపీపీఎస్ పాఠశాలలో రూ. 20 లక్షల వ్యయంతోనిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం విద్యార్థుల సంక్షేమం కోసం తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, పీసీసీ జిల్లా సభ్యులు తుమ్మా రాంబాబు, కోలా లక్ష్మీనారాయణ, మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మహిళా నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో కార్మికుల సమీకరణ పెంచి మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**
**-రైతులకు సాగునీరు అందించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి..**
**-ఉపాధి హామీ కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి..**
**-వైరా నియోజకవర్గంలోని ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..**

వార్త సాక్ష్యం జూన్ 15 ఖమ్మం



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంతో పాటు, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే సాగునీటి వనరుల అభివృద్ధి పనులను ప్రాధాన్యతగా చేపట్టి, మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. సోమవారం వైరా నియోజకవర్గ పరిధిలో పర్యటించిన జిల్లా కలెక్టర్, వైరా మండలం సొన్నాల లక్ష్మీపురం గ్రామంతో పాటు కొనిజర్ల మండల కేంద్రంలో కొనసాగుతున్న కేనాల్ లింక్ కాలువ పూడికతీత పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి కలెక్టర్ కార్మికులతో మాట్లాడారు. వేతనాలు సకాలంలో అందుతున్నాయా, పనుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురవు తున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకరటీఎస్ మాట్లాడుతూ, ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న పనులు గ్రామీణప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి దోహ దపడేలాఉండాలని అన్నారు. కాలువల పూడికతీత, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు, రైతులకు సాగునీరు అందించే మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనుల లభ్యతను పెంచి, ఎక్కువ మంది కార్మికులకు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చూడాలని, కూలీల హాజరు నమోదును పారదర్శకంగా నిర్వహిం చాలని, మాస్టర్ రోల్స్‌లో ఎటువంటి లోపాలు ఉండకూ డదని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల్లో మహిళల భాగస్వా మ్యాన్ని పెంచాలని, పనుల నాణ్యతపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి పనిని ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటో క్యాప్చరింగ్ చేసి నమోదు చేయాలని, జియో ట్యాగింగ్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి ఉపాధి హామీ పథకాన్ని సమర్థ వంతంగా వినియోగించు కోవాలని కలెక్టర్ అన్నారు. పనుల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకొని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్ర మాలను అమలు చేయాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగు తున్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కూలీల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పని స్థలాల్లో షేడ్ నెట్లు ఏర్పాటు చేసి తగిన నీడ కల్పించడంతో పాటు, త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని సూచిం చారు. ఎండల ప్రభావం వల్ల కార్మికులు ఇబ్బందులు పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికా రులకు సూచించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం గురించి మరింత అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి కుటుంబం నుంచి ఎక్కువ మంది పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మాస్టర్ కార్డులను పరిశీలించిన కలెక్టర్, పని దినాల నమోదు, హాజరు వివరాలు, చెల్లింపుల స్థితిగతులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. జిల్లాలో ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయడంతో పాటు మహిళా సంఘ భవనాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎంపీడ ీవోలు పనుల అమలు, పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అధిక సంఖ్యలో కార్మికులను సమీకరించి పనులు నిర్వహిస్తే అదనపు కాంపోనెంట్ నిధులు పొందే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులు చేసిన పనికి సంబంధించిన వేతన వివరాలను అదే రోజున వారికి స్పష్టంగా తెలియజేయాలని, పారదర్శ కతకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణా భివృద్ధి, ఉపాధి కల్పన, వ్యవసాయ మౌలిక సదుపాయాల బలోపేతంలో ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీలలో కొనిజర్ల తహసీల్దార్ అరుణ, ఎంపీడీవో ఉపేంద్రయ్య, సర్పంచ్ గుదే పుష్పావతి, వైరా తహసీల్దార్ సురేష్, ఎంపీడీవో సక్రు నాయక్, లక్ష్మీపురం సర్పంచ్ నూతి వెంకటేశ్వర్లు, ప్రజాప్రతి నిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు- గుంటూరు జాతీయ రహదారి రోడ్డు ప్రమాదంలో బర్రెలు మృతి



పాములపాడు జూన్ 15 వార్త సాక్ష్యం

సోమవారం ఎర్రగుడురు గ్రామంలో బర్రెలునడిరోడ్డు మీద వెళుతుండగా ట్రక్కు కిందపడి ఆరు బర్రెలుఅక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నాయి పాములపాడు మండల పరిధిలోని కంబాలపల్లె గ్రామ సమీపంలో జాతీయ రహదారి 340 ఏ మధ్యలో ఎర్రగుడురు హైవే మీద ట్రక్కు కింద పడి అక్కడికక్కడే ఆరు బర్రెలు మృతి చెందాయి ప్రమాదానికి గల వివరాలను అడిగి తెలుసుకోగా నబి రసూల్. సాయి కృష్ణ ఎర్రగుడురు వాస్తవ్యులు అని తెలియడం జరిగింది వెంటనే రోడ్ అంతా ట్రాఫిక్ కావడం జరిగింది ఎస్ఐ ఓబులేస్ ట్రాఫిక్ క్లియర్ చేసి రోడ్డు ప్రమాదంలో మృతిచెందన బర్రెలను యాజమాన్యాలకు అందించారు పాడి పరిశ్రమతో జీవనం కొనసాగిస్తున్న నిరుపేదలకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బర్రెలకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# మద్దూరు గ్రామంలో మీ భూమి.. మీ హక్కు కార్యక్రమం విజయవంతం

**-ముఖ్యఅతిథిగా హాజరైన నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



పాములపాడు జూన్ 15 వార్త సాక్ష్యం



నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని పాములపాడు మండలశీ సోమవారం మద్దూరు గ్రామంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమనికి నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హాజరయ్యారు ముందుగా గ్రామస్తులు అధికారులు ఎమ్మెల్యే జయ సూర్యను మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామ రైతులకు మీ భూమి మీ హక్కు కింద రాజముద్ర ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు 1213 మంది రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్, రి-సర్వే పేరుతో 70% తప్పులు చేసి భూ తగాదాలు పెంచింది. పాస్ పుస్తకాలపై ఉన్న జగన్ ఫోటోలను తొలగించి, మన కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్ర మరియు రైతు ఫోటోతో కూడిన సరికొత్త పాస్ పుస్తకాలను అందిస్తూ రైతులకు పూర్తి భరోసా రైతులకు కల్పిస్తుందని తెలియజేశారు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే జయ సూర్య వివరించారు అనంతరం కార్యక్రమంలో వచ్చిన రైతులకు డి ఏ పి, యూరియా ఎరువుల మందు,, సంచులు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో: మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు తిమ్మారెడ్డి, సొసైటీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, పెంచికలపల్లి నాగరాజు, లింగాల స్వాములు, కూటమి నాయకులు గ్రామ రైతులు వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం అన్నదాన సత్రానికి విరాళం




శ్రీశైలం జూన్ 15 వార్త సాక్ష్యం

శ్రీశైలం పుణ్యక్షేత్రంలో సోమవారం అన్నదాన సత్రానికి శివనాగ మీనాక్షి, రంగారెడ్డి అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,000/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు

# పనితి సైదులు ఆధ్వర్యంలో

-పండుగగా, కోలాహలంగా...
-డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు...
-అశేషంగా హాజరైన మహిళలు కార్యకర్తలు...
-మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులు..
-కేక్ కట్ చేసిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...
-మహిళలకు చీరలు పంపిణీ...
-పనితి సైదులను అభినందించిన వైరా ఎమ్మెల్యే...



వార్త సాక్ష్యం జూన్ 15 ఖమ్మం

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏడో వార్డులోని మల్లు బట్టి నివాసంలో.ఈ జన్మదినం వేడుకలను నిర్వహించారు.వందలాదిమంది మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై.. ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి మల్లుబట్టి జన్మదిన వేడుక సందర్భంగా యువకులు రక్తదానం చేశారు... అనంతరం బర్త్డే కేక్ ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ తో పాటు ఏడో వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ఉషా దంపతులు కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలకు రూపకర్తగా వ్యవహరించి. ప్రజా నాయకుడిగా జన హృదయాల్లో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా ప్రజా పాలన నిర్వహిస్తూ. ప్రజా గుండెల్లో చెరగని స్థానాన్ని సంపాదించు కున్నారన్నారు. మల్లు బట్టి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుడు మంచి ఆయుషు అనుగ్రహించాలని.ప్రజాసేవలో ఎన్నో దారిద్రానికి దిగునున్న కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.మల్లు బట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను ఇంత గొప్పగా. సామాజిక సేవా కార్యక్రమం తో నిర్వహించిన ఏడో వార్డు కౌన్సిలర్ పనితీ సైదులు ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు...ఈ కార్యక్రమం లో పోటు మధు, చెరుకూరి శ్రీను, పైడిపల్లి శ్రీను,దార వెంకన్న,పణితి వెంకటేశ్వర్లు',వార్డు అల్లు బుజ్జిబాబు దారా బాబు, అక్బర్ ఖమ్మం మీరా షేక్ మస్తాన్ మీరా పణితి గిరి పణితి నాగార్జున్ పణితి అబ్బాస్ దారా సుధాకర్ కాంద్ర శ్రీను కంద్రా రామయ్య పణితి బ్లెస్సన్ అల్లు రమేష్, దార అభిషేక్ కంద్రా ఆనంద్ కంద్రా రాజేష్ ( పండు)సాయి అనిల్ దార చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
-ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్..

వార్త సాక్ష్యం జూన్ 15 ఖమ్మం



ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119 లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని, వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్ బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్, రోడ్డు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు





-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వార్త సాక్ష్యం జూన్ 15 మంచిర్యాల జిల్లా ప్రతినిధి :

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూర్ మండలం ఒతుకులపల్లి గ్రామానికి చెందిన కావేరి శోభ తన పేరు ఇందిరమ్మ మొదటి జాబితాలో వచ్చిందని, ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన సెగ్గెం ప్రసాద్ ఎస్.సి.కులానికి చెందిన నిరుపేద అయిన తనకు జీవనాధారంగా ఆటో, రెండు పడక గదుల ఇల్లు అందజేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూరు మండలం అచలాపూర్ గ్రామానికి చెందిన కట్ల పోసక్క, కట్ల పోచం లు గ్రామ శివారులో చేపట్టిన అక్రమ కల్వర్టు నిర్మాణంలో తమ భూమి ఆక్రమణ జరుగుతుందని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ కు చెందిన సత్యనారాయణ రావు తనకు జిల్లాలోని లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో గల భూమి గోదావరి నీటిలో మునిగిందని,ఈ విషయమై సమగ్ర విచారణ జరపి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జిల్లాలోని దేవాపూర్ కు చెందిన కాంపేలి వెంకటేశం తన కుమారుడికి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన కళ్యాణి తనకు గృహజ్యోతి,గ్యాస్ రాయితీ పథకాలు వర్తింపచేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజన శాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనందున విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

-రోడ్డు భద్రత,సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పై అవగాహనతో ఉండండి
-విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
-నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

వార్త సాక్ష్యం జూన్ 15 నల్లగొండ



నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంగా నల్గొండ జిల్లా పోలీసు సూపరిం టెండెంట్ (ఎస్పీ) శరత్ చంద్ర పవార్ విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులు ఈ విద్యా సంవత్సరాన్ని ఉత్సాహం, క్రమశిక్షణ,బాధ్యతతో ప్రారంభించి విద్యలో ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్,నాలుగు చక్రాల వాహనాల్లో సీట బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని,ప్రయాణ సమయ ంలో మొబైల్ ఫోన్ల వినియోగాన్ని నివారిం చాలని సూచిస్తూ "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని ఎస్పీ పేర్కొన్నారు. డిజిటల్ యుగంలో సైబంనేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డులు, ఓటీపీలు,బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులు, అనుమానాస్పద లింకులు, నకిలీ ఆఫర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మాదకద్రవ్యాలు, పొగాకు, మద్యం వంటి హానికర అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని,తోటి స్నేహితుల ఒత్తిడికి లోనుకాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చు ోవాలని, సహ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందిని గౌరవించాలని, ఆటపట్టించడం, వివక్ష,అనుచిత ప్రవర్తనకు దూరంగా ఉండాలని అవగాహన కలిగించారు. చదువుతో పాటు వ్యాయా మం, వినోదం, తగిన విశ్రాంతితో సమతుల్య దినచర్యను పాటించాలన్నారు. విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో 1098 చైల్డ్ హెల్ప్‌లైన్, 100/112 అత్యవసర స్పందన సేవ, 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్, అలాగే 8712670266 నల్గొండ జిల్లా మాదకద్రవ్యాల నిర్మూలన హెల్ప్‌లైన్ సేవలను వినియోగిం చుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు.

# రైతాంగానికి,అన్నదాతలకు సూర్యాపేట జిల్లా పోలీస్ విజ్ఞప్తి

-నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండండి
-విడి,లూజు విత్తనాలు కొనుగోలు చేయవద్దు
-అనుమతులు ఉన్న డీలర్లు,విత్తన దుకాణాల్లోనే విత్తనాలు కొనాలి
-గ్రామాలలోకి వచ్చి విత్తనాలు అమ్మే దళారుల వద్ద విత్తనాలు కొనవద్దు
-నాణ్యతలేని,శుద్ధిచేయని నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు
-సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

వార్త సాక్ష్యం జూన్ 15 సూర్యాపేట:



ప్రస్తుతం రుతుపవనాల రాకతో వర్షాలు,చిరుజల్లులు ప్రారంభమయ్యాయి.అన్నదాతలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.ఈ నేపథ్యంలో సూర్యాపేట జిల్లాలోని పత్తి,మిర్చి, వరి సాగు చేస్తున్న రైతులందరికీ పోలీస్ శాఖ తరపున జిల్లా ఎస్పీ కె.నరసింహ రైతన్నలు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.నకిలీ విత్తనాలకు దూరంగా ఉండండి, అనధికారిక,సర్టిఫైడ్ లేని మరియు ప్యాకింగ్ లేని విత్తనాలను కొనకండి. గ్రామాలలోకి వచ్చి దళారుల వద్ద విడి విత్తనాలు కొనవద్దు అన్నారు. ఇవి వాడటం వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉంది,అంతేకాకుండా రైతులు పడే శ్రమ వృధా అవుతుంది.విత్తనాలను కేవలం ప్రభుత్వం సూచించిన అధీకృత విత్తన దుకాణాల్లోనే కొనుగోలు చేయండి.విత్తనాలు కొన్నప్పుడు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలి మరియు దానిని భద్రపరుచుకోవాలి. పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాకపోతే, విత్తనాలు అమ్మిన వ్యాపారస్తులను ప్రశ్నించడానికి మరియు వ్యవసాయాధికారులను ఆశ్రయించడానికి ఈ రశీదు కీలకం ఉంటుంది. నాణ్యతలేని, శుద్ధిచేయని నకిలీ విత్తనాలు అమ్మవద్దు, అమ్మితే చట్టపరమైన చర్యలు తప్పవు,నకిలీ విత్తనాలను విక్రయించే దళారులు, వ్యాపారులపై విత్తనాల చట్టం మరియు బి.ఎన్.ఎస్ ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆర్గనైజ్డ్ క్రైమ్ కింద కేసులు నమోదు చేసి,వారిని జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. నకిలీ విత్తనాల పట్ల పోలీసు శాఖ నిఘా ఉంచాం, విత్తనాలను లూజుగా బ్యాగులలో అమ్ముతున్న వ్యాపారులపై నిఘా పెట్టడం జరిగింది. రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య తలెత్తినా లేదా నకిలీ విత్తనాలపై సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు డయల్ 100,112 మరియు సూర్యాపేట జిల్లా కంట్రోల్ రూమ్ 8712686026 కు సమాచారం ఇవ్వాలి, వ్యవసాయాధికారులను సంప్రదించాలని అన్నారు.

వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

-తుంబూరు దయాకర్ రెడ్డి
-మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో 46 మందికి అందజేత..

వార్త సాక్ష్యం జూన్ 15 ఖమ్మం

ఖమ్మం : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి మధ్యవర్తులు లేకుండా, వంద శాతం పారదర్శకంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తున్నామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 46 మంది లబ్ధిదారులకు రూ. 16,64,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ. అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ నిధులు కొండంత అండగా నిలుస్తున్నాయన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు రూపాయి కూడా పక్కదారి పట్టకుండా, ఎలాంటి మధ్యవర్తులు లేకుండా పారదర్శకంగా పంపిణీ చేస్తూ నేరుగా



లబ్ధిదారుల చేతులకే ఈ ఆర్థిక సాయం అందేలా చూస్తున్నామని వివరించారు. కార్పొరేట్ వైద్య భారాన్ని మోయలేక సతమతమవుతున్న పేద కుటుంబాలకు ఈ సీఎంఆర్ఎఫ్ సహాయం ఎంతో భరోసానిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే వేదికగా ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయం నిరంతరం అందుబాటులో ఉంటుందని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి





-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్
-కొల్లాపూర్ పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించిన కలెక్టర్

వార్త సాక్ష్యం జూన్ 15 కొల్లాపూర్

కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిని సమీక్షించేందుకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సోమవారం ఉదయం ఆకస్మికంగా పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, పట్టణ పారిశుద్ధ్య నిర్వహణ, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఇతర అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పలు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ పనుల పురోగతిని సమీక్షిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పర్యటనలో భాగంగా ముందుగా పట్టణంలోని పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత పనుల్లో నిమగ్నమైన పారిశుద్ధ్య కార్మికులతో నేరుగా మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితులు, పని పరిస్థితులు, సంక్షేమ చర్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్మికులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారా, వారికి అవసరమైన భద్రతా పరికరాలు, గ్లోవ్స్, మాస్కులు, గౌన్లు తదితర రక్షణ సామగ్రి అందుబాటులో ఉన్నాయా అని అధికారులను ప్రశ్నించారు. విధుల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, సిబ్బంది కొరత, పరికరాల లభ్యత వంటి అంశాలపై కార్మికుల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని, వారి భద్రతకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. పట్టణంలో పరిశుభ్రత, పచ్చదనం, వ్యర్థాల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నాగమణి, వెంకట లక్ష్మయ్య, మౌనిక, శ్రీనివాస్‌లతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఇళ్ల నిర్మాణం ఏ దశలో ఉందో, ప్రభుత్వం నుంచి దశలవారీగా విడుదలయ్యే ఆర్థిక సాయం సకాలంలో అందుతోందో లేదో తెలుసుకున్నారు. నిర్మాణ పనులకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు విడుదల అవుతున్నాయా, ఏవైనా బకాయిలు ఉన్నాయా, నిర్మాణ సామగ్రి సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఉన్నాయా అనే అంశాలపై లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సహాయం పూర్తిస్థాయిలో అందేలా చూడాలని, పెండింగ్ బిల్లులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణాలు నిర్దేశిత గడువులో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యటనలో భాగంగా కొల్లాపూర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను కూడా కలెక్టర్ సందర్శించారు. కాంప్లెక్స్‌లోని దుకాణాల వినియోగం, అద్దె ద్వారా లభిస్తున్న ఆదాయం, నిర్వహణ వ్యవస్థ, ప్రజలకు అందుతున్న సేవలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరులు పెరిగేలా అందుబాటులో ఉన్న వాణిజ్య స్థలాలను సమర్థవంతంగావినియోగించుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీఓ బన్సీలాల్, కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు భట్టి విక్రమార్క మల్లు

-జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ..
-టి.పి.సి.సి సభ్యులు జేబీ శౌరి

వార్త సాక్ష్యం జూన్ 15 ఖమ్మం



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు, నిరంతర ప్రజా పోరాట యోధుడు భట్టి విక్రమార్క మల్లు జన్మదినాన్నిపురస్కరించుకొని కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీ.పీ.సీ.సీ సభ్యులు జేబీ శౌరి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జేబీ శౌరి గారు మాట్లాడుతూ, సాధారణ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టి తన కృషి, నిజాయితీ, ప్రజాసేవ పట్ల అంకితభావంతో తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నాలుగు దశాబ్దాలకుపైగా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని గాంధీ భావజాలాన్ని ఆచరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, శాసనసభలో కాంగ్రెస్ పక్ష నేతగా, సీఎల్పీ నాయకుడిగా అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండేవారని అన్నారు. ప్రత్యేకించి తెలంగాణ రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచిన “పీపుల్స్ మార్చ్ పాదయాత్ర” ద్వారా రాష్ట్రంలోని గ్రామాలు, రైతులు, యువత, మహిళలు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడు భట్టి విక్రమార్క అని తెలిపారు. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల బాధలను అర్థం చేసుకొని వారి స్వరాన్ని ప్రభుత్వాలకు వినిపించిన ప్రజా నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపో యారని కొనియాడారు. నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం, క్రమశిక్షణ, నిరాడంబర జీవనశైలి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోతుకూరి ధర్మారావు, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ఏలూరి కోటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి రజాక్, నగర కాంగ్రెస్ కన్వీనర్ ఎండి గౌస్ మోహినుద్దీన్, ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, ఎన్ ఎస్ యుఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, సోషల్ మీడియా ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ వీరాపురం రామ్ లక్ష్మణ్, సేవాలాల్ నియోజకవర్గ అధ్యక్షులు పోరేటి నరేష్, మాజీ ఎంపిటిసి కసనబోయిన భద్రం, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఆరిఫ్ ఖాన్,యువజన కాంగ్రెస్ టౌన్ ఉపాధ్యక్షుడు ఉస్మాన్ అలీ ఖాన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ ఏలూరి రాందాస్, నాయకులు గాండ్ల సురేష్, పెగడ బిక్షపతి, కొమరయ్య, నరసింహారావు, నిరంజన్ రెడ్డి, వాగబోయిన రాము, యువజన నాయకులు నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

వార్త సాక్ష్యం జూన్ 15 ఖమ్మం




ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి శాలువా కప్పి పూలబోకెతో శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు మరియు ఉత్తమ్ కుమార్ రెడ్డి. ప్రజా సేవలో ఆదర్శంగా నిలిచిన భట్టి విక్రమార్క ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించిన మంత్రి తుమ్మల.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

-పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
-ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 71

వార్త సాక్ష్యం జూన్ 15 జగిత్యాల:




ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అదేశించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 71 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ అధికారి ప్రసాద్, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేలో ప్రజా ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

వార్త సాక్ష్యం జూన్ 15 జగిత్యాల:



ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రజల నుండి వచ్చిన పలు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును న్యాయబద్ధంగా, పారదర్శకంగా విచారించి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో పరిష్కరించగల సమస్యలను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని, విచారణ ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దు

-కలెక్టర్ చిత్రా మిశ్రా.

వార్త సాక్ష్యం జూన్ 15 కరీంనగర్




ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరి యంలో ప్రజావాణి నిర్వహించారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే (స్థానిక సంస్థలు), అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్ఓ స్వామి , ఆర్డీవో షర్మిల, కలెక్టరేట్ ఏవో సుధాకర్ రెడ్డి తో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ప్రజావాణి కి మొత్తం 256 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 142,కరీంనగర్ నగరపాలిక సంస్థకు 60 వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయ శాఖ, విద్యా శాఖల అధికారులతో మొదటి విడత రివ్యూ మీటింగ్ నిర్వహించామన్నారు. బుధవారం నిర్వహించే రెండో విడత మీటింగ్ కి నివేదికలతో హాజరుకావాలని సూచించారు. మంగళవారం జడ్పీ కార్యాలయంలో డీపీఓ, డీఆర్డీఓ అధికారులతో సమావేశం ఉంటు ఒదని పేర్కొన్నారు. పెండింగ్ కోర్టు కేసులు, దరఖాస్తులు, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని హాయ్ శాఖల అధికారులను ఆదేశించారు. ఈ వారం యాక్షన్ ప్లాన్, తనిఖీ రిపోర్టులను శుక్రవారం సాయంత్రం లోగా సమర్పించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శాఖల వారీగా రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.

# బిజినెస్

## ఆర్థిక ఉత్పత్తుల మిస్ సెల్లింగ్‌కు

# ఆర్‌బీఐ బ్రేక్



**ముంబై:** ఫైనాన్షియల్ మార్కెట్లో డిపాజిట్లు, మదుపరుల ప్రయోజనాల కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మరో కీలక చర్య తీసుకుంది. తప్పుడు వాగ్దానాలు, ఆశలతో బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఎన్‌బీఎఫసీ) తమ ఆర్థిక సాధనాలు, సేవలను మార్కెట్ చేయడాన్ని చెక్ పెట్టేందుకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మార్గదర్శకాలు వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు, ఎన్‌బీఎ?ఫసీలు ఇక తమ ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చి తప్పుడు వాగ్దానాలు, ఆశలతో ఎవరి చేత తమ ఆర్థిక సాధనాలు, సేవలు కొనిపించకూడదు. అవసరం ఉన్నా లేకపోయినా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తప్పుడు వాగ్దానాలతో కస్టమర్ల చేత బీమా పాలసీలు, డిపాజిట్లు చేయిస్తున్నాయని ఇటీవల పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఉద్యోగులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇచ్చి మరీ ఇందుకు ప్రోత్సహిస్తున్నాయి. దీంతో ఈ దోపిడీకి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ చర్యలకు ఉపక్రమించింది.

# ఐదు సంస్థలుగా వేదాంతా-కొత్త కంపెనీల షేర్లు స్టాక్ మార్కెట్లో అరంగేట్రం



గనులు, లోహాలు, ఇంధన రంగ సంస్థ అయిన ప్రముఖ వేదాంత గ్రూప్ డీమర్జర్ ప్రక్రియ పూర్తయింది. విభజిత నాలుగు కొత్త కంపెనీలు సోమవారం బీఎస్ఈ, ఎన్ఎస్ఈ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ట్రేడింగ్ ప్రారంభించాయి. దీంతో వేదాంత గ్రూప్‌నకు చెందిన మొత్తం ఐదు కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో ట్రేడింగ్‌కు అందుబాటులోకి వచ్చాయివేదాంతా లిమిటెడ్‌తో పాటు వేదాంతా అల్యూమినియం మెటల్, వేదాంతా ఆయిల్ అండ్ గ్యాస్, వేదాంతా పవర్, వేదాంతా ఐరన్ అండ్ స్టీల్ షేర్లు సోమవారం అరంగేట్రం చేశాయి. వేదాంతా అల్యూమినియం మెటల్ బీఎస్ఈలో రూ.527 వద్ద ట్రేడింగ్‌ను ప్రారంభించి రూ.538 వద్ద గరిష్ఠాన్ని తాకింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1.95 లక్షల కోట్లకు చేరింది. ఇక, వేదాంతా పవర్ బీఎస్ఈలో రూ.41.30 వద్ద లిస్టయింది. ఈ సంస్థ మార్కెట్ విలువ రూ.16,736 కోట్లకు చేరింది. అలాగే వేదాంత ఆయిల్ అండ్ గ్యాస్ రూ.14,487 కోట్ల మార్కెట్ విలువను, వేదాంతా ఐరన్ అండ్ స్టీల్ రూ.8231 కోట్ల మార్కెట్ విలువను చేరాయి. ఇక, డీమర్జర్ పథకం ప్రకారం రికార్డు తేదీ అయిన మే1 నాటికి వేదాంతా మిటెడ్ షేర్లు కలిగి ఉన్న ప్రతి పెట్టుబడిదారుడికి కొత్తగా ఏర్పడిన నాలుగు కంపెనీల్లో ఒక్కో షేర్ కేటాయించారు. అంటే ఒక వేదాంతా షేర్‌కు అదనంగా నాలుగు కొత్త కంపెనీల్లో ఒక్కో షేర్ చొప్పున లభించింది.

## సరికొత్త రికార్డుల వైపు స్టాక్ మార్కెట్లు

# సెన్సెక్స్ వెయ్యికి పైగా పాయింట్లు జంప్



ముంబై, జూన్ 15: అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం ప్రపంచ ఆర్థిక రంగానికి సరికొత్త జవసత్వాలను అందించింది. హోర్ముజ్ జలసంధి పునరుద్ధరణ వార్తలతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు 2 నెలల కనిష్టానికి (బ్యారెల్‌కు 80 డాలర్ల సమీపంలోకి) పడిపోవడంతో భారతీయ స్టాక్ మార్కెట్లు ఇవాళ సోమవారం సరికొత్త రికార్డుల వైపు దూసుకెళ్లాయి. ట్రేడింగ్ ప్రారంభంలోనే బీఎస్ఈ సెన్సెక్స్ ఏకంగా 1,128.66 పాయింట్లు (1.49శాతం) లాభపడి 76,656.61 పాయింట్ల వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 కూడా 350.40 పాయింట్లు (1.48శాం) పెరిగి 23,973.30 పాయింట్ల వద్ద బలంగా కొనసాగుతోంది.భారత మార్కెట్లో ట్రేడర్లు, ఇన్వెస్టర్లలో భయాలను సూచించే 'ఇండియా విక్స్'ఒక్కసారిగా 8.6% పడిపోయి 13.56 స్థాయికి చేరింది.ఇది మార్కెట్లో అస్థిరత తగ్గి, బయింగ్ సెంటిమెంట్ బలంగా పెరిగిందనడానికి స్పష్టమైన సంకేతంగా నిలుస్తోంది.

**-స్మాల్, మిడ్-క్యాప్స్ హుషార్.. అన్ని రంగాలూద గ్రీన్!**

గత వారం చివరి సెషన్‌లోనే నిఫ్టీ 500 సూచీ 2.19 శాతం పెరగ్గా, నేటి ట్రేడింగ్‌లోనూ ఆ జోరు స్పష్టంగా కనిపిస్తోంది. మార్కెట్లో బ్రాడర్ ఇండెక్స్‌లైన నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీలు చెరో 1.3శాతం లాభంతో ట్రేడవుతున్నాయి. మార్కెట్లోని అన్ని రంగాలు లాభాల పచ్చదనంతోనే ట్రేడింగ్‌ను ప్రారంభించాయి.

# స్పోర్ట్స్

# దోహా డైమండ్ లీగ్: కమ్‌బ్యాక్ ఇవ్వనున్న నీరజ్ చోప్రా



**ఇంటర్నెట్ డెస్క్:**

భారత జావెలిన్ త్రో స్టార్, రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత నీరజ్ చోప్రా కమ్‌బ్యాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. వెన్ను గాయం కారణంగా చాలా కాలం పాటు ఆటకు దూరంగా ఉన్న నీరజ్.. జూన్ 19న ప్రారంభం కానున్న దోహా డైమండ్ లీగ్ 2026లో పాల్గొననున్నాడు. ఈ విషయాన్ని నీరజ్‌కు సంబంధించిన మేనేజ్‌మెంట్ సంస్థ ప్రకటించింది. '2026లో తొలి త్రో దోహాలోనే.. నీరజ్ చోప్రా జూన్ 19న తిరిగి బరిలోకి దిగనున్నాడు' అని పేర్కొంది. దోహా డైమండ్ లీగ్‌కు సంబంధించి జూన్ 12న ప్రకటించిన తుది జాబితాలో నీరజ్ చోప్రా పేరు లేకపోవడం గమనార్హం. అయితే పూర్తి ఫిట్‌నెస్ సాధించడంతో చివరి నిమిషంలో అతడిని పోటీలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దోహా వేదిక నీరజ్‌కు ప్రత్యేకమైనది. గతేడాది ఇదే మైదానంలో అతడు తన కెరీర్‌లో తొలిసారి 90 మీటర్ల మార్కును అధిగమించి చరిత్ర సృష్టించాడు. 90.23 మీటర్ల త్రో నమోదు చేసినప్పటికీ, జర్మనీకి చెందిన జులియన్ వెబర్ 91.06 మీటర్ల త్రోతో అగ్రస్థానంలో నిలవడంతో నీరజ్ రెండో స్థానంతో సరిపెట్టుకున్నాడు. ఇక ఇటీవల ప్రకటించిన భారత అథ్లెటిక్స్ జట్టులో కూడా నీరజ్‌కు చోటు దక్కింది. అయితే అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) నిర్దేశించిన 82.61 మీటర్ల అర్హత ప్రమాణాన్ని అందుకోవాల్సి ఉంటుంది. ఆ అర్హత సాధిస్తే రాబోయే కామన్వెల్త్ క్రీడల్లోనూ అతడు భారత్ తరపున బరిలోకి దిగనున్నాడు. కాగా, దోహా డైమండ్ లీగ్ 2026 సీజన్ ఈ ఏడాది మే 8న ప్రారంభం కావాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా పోటీలు వాయిదా పడ్డాయి. దీంతో జూన్ 19న ఈ సీజన్ ప్రారంభం కానుంది.

## ముక్కోణపు సిరీస్: సూపర్ ఓవర్‌లో శ్రీలంక-ఎ విజయం




**ఇంటర్నెట్ డెస్క్:**

ముక్కోణపు సిరీస్‌లో భాగంగా దంబుల్లా వేదికగా భారత్-ఎపై జరిగిన వన్డే మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. సూపర్ ఓవర్‌లో భారత్-ఎపై శ్రీలంక-ఎ విజయం సాధించింది. ఇరు జట్ల మధ్య మ్యాచ్ ఫలితం టై కావడంతో సూపర్ ఓవర్ పెట్టారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 16/0 పరుగులు చేసింది. సహన్ అరాచ్చిగే (6), అవిష్క ఫెర్నాండో (9) రన్స్ చేశారు. అనంతరం ఛేదనకు దిగిన భారత్ 9/0 పరుగులు మాత్రమే చేసింది. సూర్యాంశ్ (3), వైభవ్ సూర్యవంశీ (6) రన్స్ చేశారు.తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన భారత్-ఎ జట్టు 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది. సూర్యాంశ్(72), విప్రాజ్ నిగమ్(51) హాఫ్ సెంచరీలు చేశారు. వైభవ్ సూర్యవంశీ(21) మరోసారి విఫలమయ్యాడు. మిగతా బ్యాటర్లంతా నిరాశపర్చారు. శ్రీలంక బౌలర్లలో షిరాజ్ 3, విజయకాంత్ 3, అరాచ్చిగే, మధులాన్, సహన్ తలొక వికెట్ పడగొట్టారు. విప్రాజ్ నిగమ్ చేసిన తప్పిదం వల్ల భారత్-ఎ టీమ్‌కు 10 పరుగుల పెనాల్టీని అంపైర్లు విధించారు. దీంతో శ్రీలంక-ఎ 10/0తో ఛేదన ప్రారంభించింది. 266 పరుగుల లక్ష్య ఛేదనలో శ్రీలంక.. 50 ఓవర్లలో 265 పరుగులు చేసి భారత్ స్కోరును సమం చేసింది. శ్రీలంక బ్యాటర్ సదీరా సమరవిక్రమ(93) చెలరేగి ఆడాడు. తృటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. స్కోర్లు సమం కావడంతో సూపర్ ఓవర్ నిర్వహించారు. అందులో శ్రీలంక-ఎ విజయం సాధించింది.

# డిప్రెషన్‌లోకి వెళ్లా.. క్రికెట్‌ను వదిలేయాలనుకున్నా: శ్రేయాంక పాటిల్



**ఇంటర్నెట్ డెస్క్:**

భారత మహిళల జట్టు స్టార్ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ తన కెరీర్‌లో ఎదుర్కొన్న అత్యంత కఠినమైన దశ గురించి తాజాగా పంచుకుంది. గాయాల కారణంగా ఆమె చాలా కాలం పాటు ఆటకు దూరమైన సంగతి తెలిసిందే. బొటన వేలు ఫ్రాక్చర్, మణికట్టు గాయం కారణంగా వన్డే ప్రపంచ కప్ 2025, ఐపీఎల్ 2025లో చోటు కోల్పోయింది. ఆ సమయంలో డిప్రెషన్‌కు గురయ్యానని శ్రేయాంక వెల్లడించింది. ఆదివారం భారత్-పాక్ మ్యాచ్ అనంతరం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు తెలిపింది.చాలాకాలం పాటు నన్ను గాయాలు తీవ్రంగా వేధించాయి. ఆ సమయంలో డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఒకానొక దశలో క్రికెట్‌ను వదిలేయాలని అనుకున్నాను. కానీ నా మనసులో ఒక స్వరం ఎప్పుడూ వినిపించేది. 'నువ్వు ఈ ఆటను ప్రేమిస్తున్నావు.. ఆ ప్రేమ కోసమే ఇక్కడ ఉన్నావు.. నువ్వు కచ్చితంగా క్రికెట్ ఆడి తీరాలి' అని ప్రతిక్షణం నా మనసు నాకు గుర్తు చేసేది. నేను ఇష్టపడే పనిని ఎలా వదిలేస్తాను? అందుకే ధైర్యంగా నిలబడ్డాను. నాన్న ఎప్పుడూ నాతో మాట్లాడేవారు. కుటుంబ సభ్యులు అండగా నిలిచారు. నా చుట్టూ ఉన్న వాళ్లంతా నన్ను ప్రోత్సహించారు. ఆ మద్దతే నన్ను ముందుకు నడిపించింది. ఇప్పుడు మళ్లీ మైదానంలోకి రావడం చాలా ఆనందంగా ఉంది' అని శ్రేయాంక పేర్కొంది.

**-బుమ్రా సలహాలు పని చేశాయి..**

భారత స్టార్ పేసర్ బుమ్రా తనకు ఇచ్చిన సలహాలను కూడా శ్రేయాంక గుర్తు చేసుకుంది. గాయాల నుంచి కోలుకునే సమయంలో బుమ్రాతో అనేక విషయాలు చర్చించానని తెలిపింది. 'ఒత్తిడిలో బౌలింగ్ ఎలా చేయాలి? యార్కర్లు ఎలా ప్రాక్టీస్ చేయాలి? వంటి ఎన్నో ప్రశ్నలు బుమ్రాను అడిగాను. ఆయన ఫాస్ట్ బౌలర్.. నేను స్పిన్నర్.. అయినప్పటికీ డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసే విషయంలో చాలా సూచనలు ఇచ్చారు. 'క్రికెట్‌లో గాయాలు సహజం.. ప్రతి ప్లేయర్ ఇలాంటి దశను ఎదుర్కొంటాడు. నువ్వు చిన్న వయసులోనే ఈ అనుభవం పొందుతున్నావు. దానితో పోరాడకు దానిని అర్థం చేసుకో' అని చెప్పారు. మొదట్లో రెండు మూడు నెలలు ఎవరితోనూ మాట్లాడకుండా గదిలోనే ఉండిపోయాను. అది నా స్వభావం కాదు. నేను సాధారణంగా చాలా ఉత్సాహంగా ఉంటాను. కానీ గాయాలు నన్ను ఒంటరిదానిగా మార్చాయి. ఆ సమయంలోనే రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్, అమన్‌జ్యోత్ కౌర్ నాకు ధైర్యం చెప్పారు. ఆ తర్వాత నేను ఒంటరిగా లేనని అర్థమైంది' అని శ్రేయాంక వెల్లడించింది.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# 'బిచ్చగాడు' కంటే 'వంద దేవుళ్ళు' పెద్ద హిట్ కావాలి: నిహారిక కొణిదెల



'బిచ్చగాడు' చిత్రం సాధించిన విజయం కంటే 'వంద దేవుళ్ళు'ఇంకాపెద్ద విజయం సాధించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అంటూ నటి, నిర్మాత నిహారిక కొణిదెల ఆకాంక్షించారు. విజయ్ ఆంటోని హీరోగా నటించిన 'వంద దేవుళ్ళు' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిహారిక, సినిమాపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా నిహారిక చిత్రాన్ని నేను ఇప్పటికే చూశాను. అమ్మలోనూ ఒక అమ్మాయి ఉంటుందనే పాయింట్‌ను దర్శకుడు శశి అద్భుతంగా చూపించారు. విజయ్ ఆంటోని గారు మంచి నటుడే కాకుండా గొప్ప వ్యక్తి. ఆయనతో మాట్లాడాక గౌరవం మరింత పెరిగి ంది అమ్మను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ సినిమాను తప్పక చూడాలి" అని ప్రశంసించారు. హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ. "దర్శకుడు శశి ఈ కథ చెప్పిన ప్పుడుకన్నీళ్లు ఆపుకోలే కపోయాను. ఈ చిత్రంతో ఆయన నాకు మరో కొత్త జీవితాన్ని ఇచ్చారు," అనిఅన్నారు. దర్శకుడు శశి స్పందిస్తూ, 'బిచ్చగాడు' చిత్రానికి ఇది పూర్తి భిన్నంగా ఉంటుంది. అమ్మను దేవతలా చూస్తే అది 'బిచ్చగాడు' అయితే, అమ్మను ఒక సాధారణ మనిషిలా చూస్తే 'వంద దేవుళ్ళు' ని వివరించారు. ఫాతిమా విజయ్ ఆంటోని సమర్పణలో, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామంజనేయులు జవ్వాజీ నిర్మించిన ఈ చిత్రంలో స్వాసిక, అజయ్ ధీషన్, లిజోమోల్ జోస్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'రాఖ్' (అమెజాన్ ప్రైమ్) సిరీస్ రివ్యూ!




గతంలో అమెజాన్ ప్రైమ్ లో వచ్చిన ' పాతాళ్ లోక్' సిరీస్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సీజన్ వన్ కి దర్శకత్వం వహించిన ప్రోసిత్ రాయ్, తాజాగా 'రాఖ్' సిరీస్ ను అందించాడు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన సిరీస్ ఇది. సీజన్ వన్ గా 8 ఎపిసోడ్స్ ను వదిలారు. హిందీలో రూపొందిన ఈ సిరీస్, ఈ నెల 12వ తేదీ నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. అలీ ఫజల్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సిరీస్, తెలుగుతో పాటు ఇతర భాషల్లోను అందుబాటులో ఉంది. ఢిల్లీ నగరంలో కర్నల్ అశోక్ (ఆమీర్ బషీర్) ఫ్యామిలీ నివసిస్తుంటుంది. భార్య మోనా (సోనాల్ బెంద్రే) టీనేజ్ లోకి అడుగుపెట్టిన సుమన్ (దివ్య శర్మ) సోహెల్ (వివాన్ శర్మ) ఇదే అతని కుటుంబం. పాప సుమన్ .. బాబు సోహెల్ ఇద్దరూ చదువుతున్న స్కూల్ లోనే మోనా టీచర్ గా పనిచేస్తుంటుంది. సుమన్ ఆల్ ఇండియా రేడియోలో తరచూ పాటలు పాడుతూ ఉంటుంది.అలాగే ఒక రోజున తమ్ముడు సోహెల్ తో కలిసి ఆమె పాటలు పాడటానికి వెళుతుంది. కానీ ఆ తరువాత ఇద్దరు పిల్లలూ తిరిగిరారు. మిస్సింగ్ కేసును నమోదు చేసిన పోలీసులు రంగంలోకి దిగుతారు. ఈ కేసును సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలనే పట్టుదలతో ఎస్ ఐ జయప్రకాశ్ (అలీఫజల్) ఉంటాడు. సిటీకి దూరంగా ఉన్న నిర్మానుష్య ప్రదేశంలో పిల్లలిద్దరి డెడ్ బాడీలు లభిస్తాయి. అత్యంత కృరంగా వాళ్లపై దాడి చేసిన తీరు, ఢిల్లీ నగరాన్ని భయపెడుతుంది. ఓ ప్రముఖ దిన పత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న 'నిసార్' కూడా ఆధారాలు సేకరించే పనిలో పడుతుంది.

## ప్రజలను కుక్కలతో పోల్చానా?.. వారు నాకు తల్లితో సమానం: రాఘవ లారెన్స్



ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ తనపై జరుగుతున్న ఓ దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. ప్రజలను కుక్కలతో పోల్చానంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది పూర్తిగా అవాస్తవమని, తన మాటలను తప్పుగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు విషయం ఏమిటో వివరిస్తూ సోషల్ మీడియాలో ఓ సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. ఇటీవల రాఘవ లారెన్స్ రాజకీయాల్లోకి అడుగుపెట్టే ఆలోచనలో ఉన్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రజలు, అభిమానులు ఆమోదిస్తేనే తన రాజకీయ ప్రయాణం మొదలుపెడతానని, లేదంటే ఈ ఆలోచనను విరమించుకుంటానని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటన తర్వాత ఆయన తమిళ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారారు. ఇదే సమయంలో ఆయన ప్రజలను ఉద్దేశించి కించపరిచేలా మాట్లాడారంటూ ఓ వీడియో క్లిప్ వైరల్ అయింది.

# ముంబైలో టీవీ నటి సంచిత ఆత్మహత్య

-ముంబైలో బుల్లితెర నటి సంచిత ఉగలే ఆత్మహత్య
-తన నివాసంలో ఫ్యాన్ కు ఉరేసుకుని బలవన్మరణం
-కుంకుమ్ భాగ్య' వంటి సీరియల్లతో గుర్తింపు
-కొంతకాలంగా డిప్రెషన్‌తో చికిత్స తీసుకుంటున్నట్లు సమాచారం
-కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



బుల్లితెర పరిశ్రమలో మరో విషాదం చోటుచేసుకుంది. పలు టీవీ సీరియళ్ల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న యువ నటి సంచిత ఉగలే (22) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముంబై శివారులోని నాలాసోపరాలో గల తన నివాసంలో ఆదివారం రాత్రి ఆమె ఫ్యాన్‌కు ఉరేసుకుని తనువు చాలించారు. ప్రాథమిక విచారణ అనంతరం పోలీసులు దీనిని ఆత్మహత్యగా ధ్రువీకరించారు.పోలీసుల కథనం ప్రకారం, జూన్ 14వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 7:30 గంటల మధ్య సంచిత తన గదిలోకి వెళ్లి గడియ పెట్టుకున్నారు. కుటుంబ సభ్యులు ఇంటికి చేరుకుని చూసేసరికి, ఆమె చీరతో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సంచిత 'కుంకుమ్ భాగ్య', 'దిల్వాలే దుల్హా లే జాయేంగే', 'వాగ్లే కీ దునియా' వంటి ప్రజాదరణ పొందిన సీరియళ్లతో పాటు 'ఛావా' అనే చిత్రంలోనూ నటించారు. ఆమె ఆకస్మిక మరణవార్తతో టీవీ పరిశ్రమ దిగ్భ్రాంతికి లోనైంది. అయితే, ఆమె గత కొంతకాలంగా కుంగుబాటుతో బాధపడుతున్నారని తెలుస్తోంది. ఆత్మహత్యకు కొన్ని గంటల ముందు కూడా ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఉల్లాసంగా ఉన్న ఫోటోలను పోస్ట్ చేయడం గమనార్హం.ప్రస్తుతం పోలీసులు యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులను, సహోద్యోగులను విచారిస్తున్నారు.

# 100 ఎకరాలు, 3000 మంది.. లగాన్ కోసం పుట్టిన 'చంపానెర్' కథ

-భారతీయ సినిమా క్లాసిక్ 'లగాన్' విడుదలై 25 సంవత్సరాలు పూర్తి
-గుజరాత్‌లో 100 ఎకరాల్లో 'చంపానెర్' గ్రామం నిర్మాణం
-భారీ సెట్ నిర్మాణంలో పాల్గొన్న 3,000 మంది కార్మికులు
-షూటింగ్ పూర్తయ్యాక సెట్‌ను తొలగించి, రైతులకు భూమిని అప్పగింత



భారతీయ సినీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిన చిత్రం 'లగాన్'. ఆమిర్ ఖాన్ హీరోగా, అశుతోష్ గోవారికర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం విడుదలై 25 ఏళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయాలు మరోసారి చర్చనీయాం శమవుతున్నాయి. అందులో ముఖ్యమైనది, ఈ సినిమా కోసం 'చంపానెర్' గ్రామాన్ని ప్రత్యక్షంగా నిర్మించడం.ఈ కథాంశానికి ప్రాణమైన 'చంపానెర్' అనే కరువు పీడిత గ్రామం వాస్తవానికి ఎక్కడా ఉనికిలో లేదు. గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో, భుజ్‌కు సమీపంలోని 100 ఎకరాల వ్యవసాయ భూమిలో ఈ గ్రామాన్ని సృష్టించారు. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ నితిన్ దేశాయ్ బృందం 1999లో దాదాపు మూడు నెలల పాటు 3,000 మంది కార్మికులతో ఈ అద్భుతాన్ని ఆవిష్కరించింది. ఇళ్లు, సన్నని వీధులు, ఆలయం, బావులు.. ఇలా ప్రతి అంశాన్ని ఎంతో సహజంగా తీర్చిదిద్దారు.చివరకు క్లైమాక్స్‌లో కీలకమైన క్రికెట్ మైదానాన్ని కూడా వాస్తవికతకు దగ్గరగా నిర్మించడం విశేషం. ఈ నిర్మాణ ప్రక్రియ కోసం సుమారు 26 మంది రైతుల నుంచి భూమిని సేకరించారు. స్థానిక గ్రామస్థులే నిర్మాణం పనుల్లో పాలుపంచుకోవడంతో పాటు సినిమా లోనూ నటించడం సెట్‌కు మరింత సహజత్వాన్ని చేకూర్చింది. 47 డిగ్రీల ఎండ, విషసర్పాలు, తేళ్లు వంటి ప్రమాదాల మధ్య 350 మందికి పైగా చిత్ర యూనిట్ సభ్యులు అనేక నెలల పాటు అక్కడే ఉండి చిత్రీకరణను పూర్తి చేశారు. షూటింగ్ ముగిసిన అనంతరం ఆ సెట్‌ను పూర్తిగా తొలగించి, యథావిధిగా భూమిని రైతులకు అప్పగించారు. ఆస్కార్ నామినేషన్ వరకు వెళ్లిన ఈ అద్భుత దృశ్యకావ్యం వెనుక ఇంతటి కఠోర శ్రమ దాగి ఉంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.